# మిసిమి

చింతనాత్మక సారస్వతం



మాసపత్రిక జూన్. 2013 ₹ 20

# మిసిమి
మాసపత్రిక


**"All that we are is the product of what we have thought"**

*- Dammapada.*


**సంపుటి 24    జూన్ 2013    సంచిక 6**



*ప్రధాన సంపాదకుడు*

చెన్నూరు ఆంజనేయ రెడ్డి

*సంపాదకుడు*

వల్లభనేని అశ్వినీకుమార్

*సహాయ సంపాదకుడు*

కాండ్రేగుల నాగేశ్వరరావు

*సమాలోచక మండలి*

డాక్టర్ జె. లక్ష్మిరెడ్డి

డాక్టర్ ఈమని శివనాగి రెడ్డి

కుర్రా జితేంద్రబాబు

నందిగం కృష్ణారావు

*సంస్థాపక సంపాదకులు*

**రవీంద్రనాథ్ ఆలపాటి**



*Printed & Published by*

**Bapanna Alapati**

at **Kala Jyothi Process Pvt. Ltd.,**

1-1-60/5, R.T.C. 'X' Roads,

Musheerabad, Hyderabad - 500 020.

Ph. 040-27645536

E-mail : misimi_monthly@yahoo.in

e-magazine : www.kinige.com/misimi

ప్రతి : ₹20    సంవత్సరానికి : ₹240

విదేశాలకు ప్రతి : $ 2.50    సంవత్సరానికి : $ 25

(Library of Congress Control Number)

LCCN 91-903060


# ఈ నెల...


కమ్మతెమ్మెరలు ........................................... 3

జ్ఞానపీఠ పురస్కారానికి ఎంపికైన
రావూరి భరద్వాజతో .................................. ..5

ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము(బాలాంత్రపు రజనీకాంతరావు)..12
- *ప్రొ॥ రావినూతల సత్యనారాయణ*

ఆగ్నేయ ఆసియాలో కవిత్వం.......................... 21
- *ముకుంద రామారావు*

మేము-మా మిత్ర మండలి ........................... 31
- *గొర్రెపాటి వెంకట సుబ్బయ్య*

తెలుగు భాషలోని మాండలికాలు...................... 38
- *ఎలవర్తి విశ్వనాథరెడ్డి*

జీవితానికి-సమాజానికి వారధి శివారెడ్డి కవిత్వం.... 41
- *పెన్నా శివరామకృష్ణ*

తెలుగు పలుకుల పూదోట-యశస్వి యస్వీ......... 48
- *గంగిశెట్టి లక్ష్మీనారాయణ*

భారతీయ సంస్కృతి పరిణామ క్రమాలు! ............ 51
- *గొల్లపూడి మారుతీరావు*

సింహగిరి వచనాలు.................................... 57
- *మట్టి వెంకట నరసింహారెడ్డి*

హిందూస్థానీ-కర్ణాటక : ఆచార్య బృహస్పతి వాదం. 60
- *నండూరి పార్థసారథి*

జ్ఞాపకాలలో ఘంటసాల ............................... 65
- *కోడూరు పుల్లారెడ్డి*

కవిత్వం ఒక ఆల్కెమీ-మరణం ఒక మిస్టరీ ......... 67
- *ముక్తవరం పార్థసారథి*

కట్టుబాట్లతో కాపురం - అదే అక్బర్ అంతఃపురం .. 70
- *ఈమని శివనాగిరెడ్డి*

మునిమాణిక్యం ........................................ 73
- *వి. ప్రమోద్ కుమార్*

తాతాచార్యులు (సమీక్ష)................................ 75
- *కాండ్రేగుల నాగేశ్వరరావు*

చదవండి (పుస్తక పరిచయం)......................... 76

పిటకేతర సాహిత్యం .................................. 78
- *ఎమ్. రాజగోపాలరావు*


*ముఖచిత్రం* : మెగ్దలీనా — *చిత్రకారుడు ... టీషియన్*

*రెండవ అట్ట* : నిదుర ఒడిలో " *... ఆల్మా తడేమా*

*మూడవ అట్ట* : కలల జడిలో " *... సెర్జి మార్షనికావ్*

*నాల్గవ అట్ట* : సొగసు తడిలో " *... సెర్జి ఇగ్న టెంకొవ్*


*వివరాలు :* 30వ పుటలో...

*సాహిత్య హాలికులందరూ ఆశించే జ్ఞానపీఠ పురస్కారానికి ఎంపికైన రావూరి భరద్వాజ సాహితీ ప్రస్థానం **'మిసిమి'** సంస్థాపక సంపాదకులు ఆలపాటి రవీంద్రనాథ్ సహకారంతో మొదలయిందని రావూరి మాటల సందర్భంగా చెప్పటం **'మిసిమి'** కెంతో ఆనంద దాయకం! వారితో ముచ్చటించిన కొన్ని భాగాలు, వారు 'రవీంద్ర స్మృతికి' (2001) వ్రాసిన తమ జ్ఞాపకాలను పాఠకులకు అందిస్తున్నాం.*

*ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, రావూరికి జ్ఞానపీఠ పురస్కార కమిటీ వారు అందించే పదకొండు లక్షలకు మించి, మరో పన్నెండు లక్షల రూపాయలు అందజేయబూనటం ఆహ్వానించదగినది.*

*క్రీడాకారులకు ప్రోత్సాహకంగా ఎన్నో లక్షలు కుమ్మరిస్తున్న ప్రభుత్వాలు, ప్రతిభావంతులైన సాహిత్యకారులను సముచిత రీతిని సత్కరించి, ఆర్థిక సహకారం అందించడం కనీస ధర్మం. రావూరి భరద్వాజ విషయంలో, మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇక ముందు కూడా కొనసాగించాలని, **'మిసిమి'** సంపాదక వర్గం ఈ దిశగా తగిన కృషి చేసిందని చెప్పటానికి సంతోషిస్తున్నాం.*

*బాలాంత్రపు రజనీకాంతరావు వ్రాసిన 'ఆంధ్ర వాగ్గేయ కారుల చరిత్ర' కేంద్ర సాహిత్య అకాదెమీ పురస్కారం పొందింది. దీనిని రావినూతల సత్యనారాయణ సమగ్రంగా సమీక్షించారు. 'భారతీయ సంస్కృతి పరిణామ దశ'లను గొల్లపూడి మారుతీరావు పరిశీలించిన తీరు చదవండి.*

*మహానుభావుల కలయిక కూడ చరిత్రే. మునిమాణిక్యం నరసింహారావు కి నరసరాజు ఆతిథ్యం అలాంటిదే.*

*నాలుగు దశాబ్దాల క్రిందట మరణించిన పాబ్లో నెరుడా మృతి ఇప్పుడు ఒక రహస్య పరిశోధనాంశంగా తేలింది. ఆ వివరాలు పాఠకుల కోసం.*

**– సంపాదకులు**



## జ్ఞానపీఠ పురస్కారానికి ఎంపికైన

# రావూరి భరద్వాజతో...

*అందరూ మరిచి పోయిన రావూరి భరద్వాజ, జ్ఞానపీఠ పురస్కార గౌరవానికి ఎంపిక కావటం ఎందరినో ఆలోచనలో పడవేసింది. మరెందరికో 'కంటికి నిద్ర రాదే..' చేసింది. తెలుగు 'వాడి'ని అందలమెక్కించి జ్ఞానపీఠానికి అలంకారం చేసింది.*

*నిజాయితీగా బ్రతకటంలోని ధృతిని, జీవితాన్ని కాచి వడపోసిన రచనల్లోని ఫిల్టర్ కాఫీ రుచిని తెలిపిన రావూరి, చీకటి బ్రతుకుల్లోని 'పాకుడు రాళ్లను', జారుడు బండలను వెలుగులోకి తెచ్చిన ఒక సామాన్య వ్యక్తి, నిగర్వి, ఎంత కష్టంలోను తననూ, తన తోటి వానినీ తప్ప ఏ రాయినీ నమ్మని రాయిస్టు – రావూరి. వారి అసలు పేరు గోవిందాచారి – 'భరద్వాజ' పేరును ఆత్రేయ సూచించినట్లు చెప్పారు.*

*గత రెండు మూడేళ్లలో రావూరి భరద్వాజను తలచిన వారు అరుదు. (**మిసిమి** వీరి ప్రసంగ వ్యాసాన్ని 2010 సెప్టెంబరు సంచికలో ప్రత్యేక చిత్రంతో ప్రచురించింది). గత కొన్నేళ్ళుగా ఆయన రాసిందేమి లేదు. గత అర్ధ శతాబ్దంగా, ఆయనను రచనకు ప్రోత్సహించిన స్థితిగతులను, పరిస్థితులను తెలుసుకుంటే 'ఔరా' అని అనకుండా ఉండలేము. ఎటువంటి 'గతి' లోను తలవంచని ఆయన ధీరత్వానికి 'ఓహో' అని అనకుండానూ ఉండలేము.*

*పురస్కారాలు కూడా పాకుడు రాళ్ళ వంటివే– రావూరికి కేంద్రసాహిత్య అకాదెమీ పురస్కారం, ఆంధ్ర విశ్వకళాపరిషత్తు డాక్టరేటు, ఇప్పుడు జ్ఞానపీఠం – ఇవి వారి నిజాయితీకి, నిబద్ధతకు, ప్రతిభకు గీటురాళ్లు.* **– మిసిమి**

**రావూరితో ఒక ఉదయం :**

అప్పటికే అక్కడ ఫొటోగ్రాఫర్ భరత్ భూషణ్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లెన్స్‌మన్, మరికొందరు ఔత్సాహికులు ఉన్నారు. ఉదయం ఎనిమిది గంటల సమయం. ఆ చిన్న ఇంటి గోడలకు కొత్తగా పసుపు రంగు వేసి ఉంది. ఆ లోపలే జ్ఞానపీఠం పురస్కారానికి ఎంపికైన రావూరి భరద్వాజ సేదదీరుతున్నారు.

మా అభినందనలు అందజేసి ఆయనతో మాటామంతీ జరిపాం. అందులో కొన్ని భాగాలు :

***మిసిమి :*** ఈ పురస్కారం మీకెంతో ఆనందాన్ని తెచ్చిందనుకుంటాను. ఇంతకు ముందు మీరు ఇలా ఆనందాన్ని పొందిన సందర్భమేమైనా ఉందా?

**రావూరి :** ఆఁ వుంది. నాకు రేడియోలో ఉద్యోగం వచ్చినప్పుడు. అప్పటికి నా నెల ఖర్చు ఎనభై రూపాయలు. రేడియోలో జీతం నూట ఎనభై. నా భార్య కాంతాన్ని అడిగాను 'ఈ మిగతా డబ్బులు ఏమి చేద్దాం' అని!

***మిసిమి :*** మీ మొదటి సంపాదన గురించి చెప్పండి.

**రావూరి :** 1947–48 ప్రాంతాల్లో నేను నెల్లూరు, ఒంగోలు, తాడికొండలలో తిరుగుతున్నపుడు నాకు తెనాలి జ్యోతి పక్షపత్రిక నుంచి ఒక కార్డు వచ్చింది. అందులో ఉన్నది ఇప్పటికీ నాకు గుర్తే. అది నన్ను వెంటనే తెనాలి రమ్మని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1819**

* * *

**Read old issues of Misimi @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Misimi&id=35**